క్లుప్తంగా

దేవదాయశాఖ కమిషనర్‌కు నెట్టికంటుడి ఆశీర్వచనాలు



కమిషనర్‌కు ఆంజనేయస్వామి ఫొటో అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్‌: రాష్ట్ర దేవదాయశాఖ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఎస్‌.సత్యనారాయణను సోమవారం ఆలయ ఈఓ డీ.వెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు, వేద పండితులు, ఇతర సిబ్బంది కమిషనర్‌ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నెట్టికంటి ఆంజనేయస్వామి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు, ఫొటో అందజేశారు.

నేడు 'గడప గడపకూ మన ప్రభుత్వం'

గార్లదిన్నె: గార్లదిన్నె బస్టాండ్‌ సర్కిల్‌ శివాలయం వద్ద మంగళవారం సాయంత్రం 4 గంటలకు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్‌ నరేంద్రరెడ్డి సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ముఖ్య అతిథిగా హాజరయ్యే కార్యక్రమానికి ఎంపీపీ, వైస్‌ ఎంపీపీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలన్నారు.

రంజాన్‌ తోఫా పంపిణీ



మాట్లాడుతున్న ముస్లిం సొసైటీ నాయకులు

గుత్తి: రంజాన్‌ పర్వదినాన్ని పురస్కరించుకుని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్‌ సొసైటీ ఆధ్వర్యంలో 250 పేద ముస్లిం కుటుంబాలకు పట్టణంలోని నిజామి షాదీ ఖానాలో సోమవారం రంజాన్‌ తోఫా పంపిణీ చేశారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. పేద ముస్లింలు సైతం పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో రంజాన్‌ తోఫా పంపిణీ చేయడం జరిగిందని ముస్లిం మైనార్టీ వెల్ఫేర్‌ సొసైటీ సభ్యులు తెలిపారు.

త్వరలో గ్రామాల్లో రీ సర్వే

యల్లనూరు: మండలంలోని కాచర్లకుంట, ఆరవేడు, బుక్కాపురం, నిట్టూరు గ్రామాల్లో త్వరలో రీ సర్వే కార్యక్రమం ప్రారంభం అవుతుందని తహసీల్దార్‌ రమాదేవి తెలిపారు. సోమవారం తహసీల్దారు కార్యాలయంలో సచివాలయ సర్వేయర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆయా గ్రామాల్లో ఏవైనా సమస్యలు ఉంటే గుర్తించి, రీ సర్వే పూర్తి చేయాలన్నారు. సమస్య తీవ్రత ఎక్కువగా ఉంటే మండలస్థాయి అధికారులతో చర్చించాలన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయరు షర్వానీ, సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

హీమోఫీలియాపై అవగాహన అవసరం



శానిటరీ న్యాప్కిన్స్‌ అందజేస్తున్న దృశ్యం

గుంతకల్లు రూరల్‌: హీమోఫీలియా వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గైనకాలజిస్ట్‌ డాక్టర్‌ రేణుక సూచించారు. ఇన్నర్‌వీల్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో సోమవారం మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో వరల్డ్‌ హీమోఫీలియా అవేర్‌నెస్‌ డే నిర్వహించారు. గైనకాలజిస్ట్‌ డాక్టర్‌ రేణుక హీమోఫీలియాపై గ్రామంలోని మహిళలకు అవగాహన కల్పించారు. జైన్‌ త్రిశ్లాబన్సాలీ, మనోప్రియ సౌజన్యంతో గ్రామంలోని మహిళలకు శానిటరీ న్యాప్కిన్స్‌ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్నర్‌వీల్‌ క్లబ్‌ ప్రెసిడెంట్‌ తిశ్లా బన్సాలీ, సర్పంచ్‌ నీలమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు





వీఆర్‌ఓ కుళ్లాయి, రంగన్నను ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం



గాయపడిన మారెన్న

గుత్తి రూరల్‌: మండలంలోని కరిడికొండ గ్రామ శివారులో 44వ నంబర్‌ జాతీయ రహదారిపై సోమవారం రాత్రి రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. కరిడికొండ గ్రామ శివారులో రాయల్‌ దాబా ఎదురుగా కరిడికొండ గ్రామానికి చెందిన కుళ్లాయి నాయుడు బాట సుంకులమ్మ ఆలయం వైపునకు వెళ్తుండగా.. గుత్తి పట్టణానికి చెందిన మారెన్న, రంగన్నల ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో గాయపడ్డ కుళ్లాయినాయుడు, రంగన్న, మారెన్నను 108లో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్సలకు అనంతపురం తరలించారు.

పార్టీలకతీతంగా పథకాలు

- సీఎం జగన్‌కు ప్రజలు అండగా నిలవాలి
- 'గడప గడపకూ మన ప్రభుత్వం'లో ఎమ్మెల్యేలు వై.వెంకట్రామిరెడ్డి, జొన్నలగడ్డ పద్మావతి



ప్రభుత్వ పనితీరుపై అభిప్రాయం తెలుసుకుంటున్న ఎమ్మెల్యే వైవీఆర్‌



పథకాల బుక్‌లెట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

గుంతకల్లు రూరల్‌: దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి, ప్రజల వద్దకే పాలన తీసుకువచ్చిన ముఖ్యమంత్రి జగనన్న గ్రామ స్వరాజ్యాన్ని స్థాపించారని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని అయ్యవారుపల్లి గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రభుత్వ అధికారులు, వలంటీర్లతో కలిసి గ్రామంలో ఇంటింటికీ తిరిగిన ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. నాలుగు సంవత్సరాల వైఎస్సార్‌సీపీ పాలనలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. పథకాల వల్ల ఒక్కో కుటుంబానికి కలిగిన లబ్ధిని తెలియజేస్తూ ముందుకు నడిచారు. వైఎస్సార్‌సీపీ హయాంలో పార్టీలకు అతీతంగా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేయడం జరిగిందన్నారు. వివిధ కారణాల వల్ల ఇంకా ఎక్కడైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలన్న ఉద్దేశంతో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. 280 కుటుంబాలు నివాసం ఉంటున్న అయ్యవారుపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఇళ్లు లేక అవస్థలు పడుతున్న వారి జాబితాను సిద్ధం చేసి ఏకంగా 92 మంది లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలను ఇచ్చిన ఘనత ఒక్క వైఎస్సార్‌సీపీకే దక్కుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలని సూచించారు. ప్రజల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి జగనన్నను ప్రజలు ఎన్నటికీ గుర్తించుకోవాలన్నారు. యావత్‌ భారత్‌దేశం గర్వించదగ్గ స్థాయిలో ఆంధ్ర రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి జగన్‌కు అండగా నిలవాలన్నారు. రానున్న ఎన్నికల్లో మీ చల్లని దీవెనలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ జాషువా, ఎంపీపీ బీవీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప, మార్కెట్‌ యార్డు చైర్మన్‌ ఎస్వీఆర్‌ మోహన్‌, సర్పంచ్‌ వెంకటలక్ష్మి, మండల కన్వీనర్‌ మోహన్‌రావు, సింగిల్‌ విండో ప్రెసిడెంట్‌ సుంకిరెడ్డి, మాజీ సర్పంచ్‌ దామోదర్‌రెడ్డి, వేమిరెడ్డి శివరామిరెడ్డి, హనుమంతరెడ్డి, పెద్దిరెడ్డి, నరోత్తమరెడ్డి, సెక్రెటరీ గోవిందరెడ్డి, కదిరిపల్లి ఎంపీటీసీ పావని, సురేంద్ర, కసాపురం మాజీ సర్పంచ్‌ తిక్కస్వామి, కదిరిపల్లి మాజీ సర్పంచ్‌ ఓబుళరెడ్డి, శంకరబండ ఎంపీటీసీ హరి తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం: వచ్చే ఎన్నికల్లో మంచి మనస్సుతో వైఎస్‌ జగన్‌ను ఆశీర్వదిస్తే మరిన్ని పథకాలు అందిస్తారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని రోటరీపురం గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యే.. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీఎం వైఎస్‌ జగనన్న చేసిన సాయం ఎవరూ మరవరాదన్నారు. మరోసారి జగనన్న సీఎం అయితే పేదల జీవితాలు మారిపోతాయన్నారు. ప్రభుత్వం ప్రతి ఇంటికీ ఏదో ఒక సంక్షేమ పథకం అందిస్తోందన్నారు. గత టీడీపీ

జగనన్నను ఆశీర్వదించాలి

హయాంలో చెప్పుకో దగ్గ పథకం ఒక్కటి కూడా లేదన్నారు. పేదలను ఏమాత్రం లెక్క చేయకుండా టీడీపీ వారు లబ్ధి పొందేలా పాలన సాగించారని ఆరోపించారు.

సీఎం జగనన్న చేపడుతున్న సంక్షేమాన్ని చూసి ఓర్వలేక టీడీపీ నాయకులు కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. ఎవరెన్ని కుట్రలు చేసినా ప్రజల్లో జగనన్నపై అభిమానాన్ని దూరం చేయలేరన్నారు. అదే విధంగా గ్రామంలో ఏదైనా కారణాల వల్ల సంక్షేమ పథకాలు అందకుంటే.. అలాంటి వారి నుంచి దరఖాస్తులు స్వీకరించి పథకాలు అందించాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ సునీత, జెడ్పీటీసీ భాస్కర్‌, సీనియర్‌ నాయకుడు ఆలూరి రమణారెడ్డి, సర్పంచ్‌ కామాక్షి, యువ నాయకుడు ఆలూరి ఎర్రిస్వామిరెడ్డి, సహకార సంఘం సొసైటీ అధ్యక్షుడు గువ్వల పెద్ద వెంకటరెడ్డి, మండల కన్వీనర్‌ అంకే నరేష్‌, గువ్వల రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ తేజోత్స్న, వైస్‌ ఎంపీపీ రామగోపాల్‌, ఉప సర్పంచ్‌ శ్రీనివాసరెడ్డి, జేసీఎస్‌ మండల కన్వీనర్‌ బయపరెడ్డి, పూల నారాయణస్వామి, బుల్లే నారాయణస్వామి, నారాయణస్వామి, ఆగ్రోస్‌ రామకృష్ణారెడ్డి, బలపనూరు అశోక్‌కుమార్‌, గంగరాజు, నాగ, నాగరాజు, మల్లయ్య, బాలరాజు, మల్లేష్‌ పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరిస్తాం



సమస్యలను తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి టౌన్‌: పట్టణంలోని జయనగర్‌కాలనీ, రూరల్‌ పరిధిలోని గన్నేవారిపల్లి కాలనీలో సోమవారం ఎమ్మెల్యే తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పర్యటించారు. వీధుల్లో తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని వార్డు సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లకు సూచించారు.

ఎంబీబీఎస్‌ విద్యార్థికి ఆపన్నహస్తం



మంజునాథ గౌడ్‌కు ఆర్థికసాయం అందజేస్తున్న ఈడిగ కుల సంఘం అధ్యక్షుడు కిరణ కుమార్‌ గౌడ్‌

యాడికి: మండల కేంద్రానికి చెందిన ఎంబీబీఎస్‌ విద్యార్థి మంజునాథ గౌడ్‌కు అనంతపురం ఈడిగ కుల సంఘం అండగా నిలిచింది. గత ఏడాది ఇచ్చిన మాట ప్రకారం సోమవారం సాయంత్రం కిరణ్‌ గౌడ్‌ ట్రస్టు ద్వారా కేజీటీ ఫౌండర్‌ చైర్మన్‌ కిరణ్‌కుమార్‌ గౌడ్‌ రెండో ఏడాది ఎంబీబీఎస్‌ చదువుల కోసం రూ.80 వేలు అందజేశారు. అలాగే కదిరి డివిజన్‌ గౌడ సంఘం అధ్యక్షురాలు గిరిజమ్మ రూ.10 వేలు అందజేశారు. కార్యక్రమంలో గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు గౌడ్‌, నారాయణ స్వామి గౌడ్‌, జయచంద్ర గౌడ్‌, వెంకటేష్‌ గౌడ్‌, మారుతి గౌడ్‌, దామోదర్‌ గౌడ్‌, విజయ్‌ గౌడ్‌, భూషణ గౌడ్‌ పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేడ్కర్‌



అంబేడ్కర్‌ చిత్రపటానికి పూలమాల వేస్తున్న డీఆర్‌ఎం రమణారెడ్డి

గుంతకల్లు: బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ అని డీఆర్‌ఎం కే.వెంకటరమణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ జయంతి ఉత్సవాలను రైల్వే ఇనిస్టిట్యూట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హజరై అంబేడ్కర్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్‌ డీపీఓ జయశంకర్‌చౌహాన్‌, దక్షిణ మధ్య రైల్వే మజ్దూర్‌ యూనియన్‌, ఎంప్లాయీస్‌ సంఘ్‌ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్‌ జయంతి బాయ్‌కట్‌

డీఆర్‌ఎం కే.వెంకటరమణారెడ్డి వైఖరికి నిరసనగా అంబేడ్కర్‌ జయంతిని బాయ్‌కట్‌ చేస్తున్నట్లు ఆల్‌ ఇండియా ఎస్సీ, ఎస్టీ రైల్వే ఎంప్లాయీస్‌ అసోసియేషన్‌ నాయకులు తెలిపారు. అసోసియేషన్‌ గుంతకల్లు డివిజన్‌ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్‌.సాయిబాబా, ఎం.మురళీకృష్ణ మాట్లాడుతూ.. ఏప్రిల్‌ 14న అంబేడ్కర్‌ జయంతి సందర్భంగా దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని డివిజన్‌ కేంద్రాల్లో ఉత్సవాలు జరుపుకోవడం ఆనవాయితీ. అయితే 14వ తేదీ సెలవు దినం కావడంతో రైల్వే బోర్డు ఉత్తర్వుల మేరకు 17వ తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు రైల్వే ఇనిస్టిట్యూట్‌ జరుపుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. కాగా జోన్‌ కేంద్రంలోనూ, డివిజన్‌ కేంద్రాల్లో ఉదయం 10.30 గంటలకు జయంతి ఉత్సవాలు జరుపుకుంటే ఇక్కడ మాత్రం మధ్యాహ్నం 3:30 గంటలకు చేస్తామన్నారు. అయితే డీఆర్‌ఎం సాయంత్రం 6:30 గంటలు అయినా కూడా కార్యక్రమానికి హజరు కాలేదని వాపోయారు. దాదాపు 3 గంటల పాటు చాలా ఓపికగా ఎదురు చూశామని తెలిపారు. చివరకు జయంతిని బాయ్‌కాట్‌ చేసే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై తదపరి కార్యాచరణను డీఈసీ మీటింగ్‌లో చర్చించి నిర్ణయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్‌ నాయకులు ఎం.వెంకటేశులు, జీఎస్‌ కిషోర్‌కుమార్‌ తదితరులు పాల్గొన్నారు.

సింగిల్‌ యూజ్డ్‌ ప్లాస్టిక్‌ వినియోగిస్తే చర్యలు



బేకరి యజమానికి జరిమానా విధిస్తున్న కమిషనర్‌

గుంతకల్లుటౌన్‌: పట్టణంలో నిషేధిత సింగిల్‌ యూజ్డ్‌ ప్లాస్టిక్‌ వస్తువులను విక్రయించినా, వినియోగించినా జరిమానాలు తప్పవని మున్సిపల్‌ కమిషనర్‌ బం డిశేషన్న తెలిపారు. సోమవారం కసాపురం రోడ్డులోని బెంగళూరు బేకరిలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ప్లాస్టిక్‌ కవర్లు వినియోగిస్తున్న సదరు షాపు యజమానికి రూ.1,000 జరిమానా విధించారు. అలాగే పలు దుకాణాలకు సంబంధించిన ట్రేడ్‌ లైసెన్సులను పరిశీలించారు. ట్రేడ్‌ లైసెన్సులు పొందని వారు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనంతరం వాల్మీకి నగర్‌లో కమ్యూనిటీ టాయిలెట్లను పరిశీలించారు. కూరగాయల మార్కెట్‌లో పారిశుధ్య పనులను పరిశీలించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ వేణుగోపాల్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలను విస్తరిస్తాం



మాట్లాడుతున్న బలిజ సంఘం అధ్యక్షుడు రమణ

గుత్తి: సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరించడానికి చర్యలు తీసుకుంటున్నాం. భవిష్యత్‌లో బలిజ సంఘాన్ని సేవా కార్యక్రమాలకు కేరాఫ్‌ అడ్రస్‌గా మారుస్తామని గుత్తి, గుత్తి మండల శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం అధ్యక్ష, గౌరవాధ్యక్షులు మారాకుల రమణ, పీవీ రమణ అన్నారు. పట్టణంలోని తాడిపత్రి రోడ్డులో బలిజ సంఘం కార్యాలయంలో సోమవారం బలిజ సంఘం సభ్యులు, కులస్తులు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక నుంచి సేవా కార్యక్రమాలను మరింతగా విస్తరిస్తామన్నారు. బలిజ సంఘం బలోపేతానికి అందరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బలిజ సంఘం సీనియర్‌ నాయకులు పగడాల శ్రీనివాసులు, బాల రాజు, ఆముదాల గిరిధర్‌, శంకరయ్య, సంఘం సెక్రెటరీ రామానాయుడు, కోశాధికారి మంజు, తొండపాడు దేవాలయ కమిటీ చైర్మన్‌ రామాంజి రాయల్‌, బలిజ సంఘం ఉపాధ్యక్షుడు శ్రీకరం గోవిందరాజులు, శ్రీకరం హరి, అడ్వైజర్‌ శ్రీకరం వెంకటేష్‌, సీనియర్‌ నాయకులు నాగరంగ ప్రసాద్‌, వెంకటస్వామి, నాగభూషణం, కోట వెంకట్‌, కోట నాని, విశ్వమోహన్‌ పాల్గొన్నారు.

బీజేపీని ఓడించాలి



గుంతకల్లులో ప్రచార భేరిలో భాగంగా పాదయాత్ర చేసిన వామపక్ష నాయకులు

తాడిపత్రి: బీజేపీతో ఏపీ రాష్ట్రానికి తీరని ద్రోహం జరుగుతోందని సీపీఎం, సీపీఐ నాయకులు ఆరోపించారు.ఆ పార్టీ విధానాలను నిరసిస్తూ సోమవారం 10 కిలోమీటర్ల నిరసన ర్యాలీ చేపట్టారు. మండలంలోని యర్రగుంటపల్లి నుంచి తాడిపత్రి తహసీల్దార్‌ కార్యాలయం వరకూ ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య, సీపీఎం కార్యదర్శి జగన్మోహన్‌రెడ్డి, ఉమా గౌడ్‌, సూరి, చిరంజీవి యాదవ్‌ మాట్లాడారు. బ్యాంకులు, ప్రభుత్వ పరిశ్రమలు, ఓడరేవులను కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానలపై దశల వారీగా ప్రజలతో కలసి ఉద్యమాలు చేసేందుకు సిద్ధమని పేర్కొన్నారు.

గుంతకల్లు: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం నిరకుంశ ధోరణిని వీడాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్‌ అన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఐ, సీపీఎం పార్టీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార భేరీ కార్యక్రమంలో భాగంగా సోమవారం డీఆర్‌ఎం కార్యాలయం నుంచి పొట్టి శ్రీరాములు సర్కిల్‌ వరకూ దాదాపు 3 కి.మీ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రాంభూపాల్‌ మాట్లాడుతూ విశాఖపట్నంలో రైల్వేజోన్‌ ఏర్పాటు చేయడంతో పాటు ఖాళీగా ఉన్న బ్యాక్‌లాగ్‌ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్‌ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బి.గోవిందు, సీపీఎం నాయకులు డి.శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు, మారుతిప్రసాద్‌, కసాపురం రమేష్‌, సాకే నాగరాజు, జగ్గలి రమేష్‌, సీపీఐ పట్టణ, మండల కార్యదర్శులు గోపినాథ్‌, రాముడుయల్‌, తదితరులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్తు'



యాడికి: వెంగన్నపల్లెలో మా నమ్మకం నువ్వే జగన్‌ స్టిక్కర్లను అందజేస్తున్న దృశ్యం



పామిడి: ఓబుళాపురంలో పథకాలను వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

యాడికి: అర్హతే ప్రామాణికంగా ఇంటింటా సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌ సీపీ అని ఎంపీటీసీ సభ్యురాలు పుట్లూరు జయప్రద అన్నారు. సోమవారం మండలంలోని వెంగన్నపల్లె గ్రామంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామంలోని లబ్ధిదారులు స్వచ్ఛందంగా తమ ఇళ్లకు స్టిక్కర్లను అతికించుకున్నారు. కార్యక్రమంలో సచివాలయాల కన్వీనర్‌ లక్ష్మీనాథరెడ్డి, డీలరు భాస్కర్‌ రెడ్డి, నాయకులు రాజారెడ్డి, నిరంజన్‌ రెడ్డి, నల్లపరెడ్డి, శివప్రసాద్‌ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పామిడి: ప్రజా సమస్యల తక్షణ పరిష్కారమే ధ్యేయంగా సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, వలంటీర్లతో కలిసి సమన్వయంతో పని చేయాలని మండల సచివాలయాల పట్టణ, రూరల్‌ కన్వీనర్లు బీ ఆసిఫ్‌, ఎం కుమార్‌రెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌ సెల్‌ రాష్ట్ర కార్యదర్శి ఎల్‌.మధుసూదన్‌రెడ్డి అన్నారు. సోమవారం పామిడితో పాటు రూరల్‌ గ్రామాల్లో జగనన్నే మా భవిష్యత్‌ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాల్సి ఉంటుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించేందుకు కృషి చేయాలన్నారు. పథకాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న వైఎస్‌ జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని కోరారు.

నేడు మాజీ ఎమ్మెల్యే సూర్యప్రతాప్‌రెడ్డి వర్ధంతి

యల్లనూరు: మండలంలోని తిమ్మంపల్లి గ్రామంలో ధర్మవరం మాజీ ఎమ్మెల్యే, దివంగత నేత సూర్యప్రతాప్‌రెడ్డి 18వ వర్ధంతిని నిర్వహించనున్నారు. తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి, ధర్మవరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి కుటుంబ సభ్యులు సూర్యప్రతాప్‌రెడ్డి సమాధి వద్ద నివాళులు అర్పించనున్నారు.

ఆరుగురు ఎస్జీటీల కేటాయింపు

శింగనమల: 98 డీఎస్సీలో ఎంపికైన టీచర్స్‌లో ఆరుగురిని మండలానికి కేటాయించారని ఎంఈఓ నరసింహారాజు తెలిపారు. కే.శ్రీనివాసులును చిన్నజలాలపురం ఎంపీపీ స్కూల్‌కు, పీ.వేణుగోపాలురెడ్డిని సోదనపల్లి ఎంపీపీ స్కూల్‌కు, వై.గంగిరెడ్డి, ఎస్‌.సరోజమ్మ ఆనందరావుపేట ఎంపీపీ స్కూల్‌కు, ఎం.గోపాలరెడ్డి చీలేపల్లి ఎంపీపీ స్కూల్‌కు, ఎస్‌.మహమ్మద్‌ రఫీ రాచేపల్లి ఎంపీపీ ఎస్సీ స్కూల్‌కు నియమించారని పేర్కొన్నారు.

వ్యక్తికి గాయాలు

గుత్తి రూరల్‌: మండలంలోని జక్కలచెరువు గ్రామ శివారులో 67వ నంబర్‌ జాతీయ రహదారిపై సోమవారం ద్విచక్ర వాహనం అదుపు తప్పిన ఘటనలో జయరాముడు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పెద్దవడుగూరు మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన జయరాముడు పని నిమిత్తం ద్విచక్ర వాహనంలో గుత్తికి బయలుదేరాడు. అయితే జక్కలచెరువు గ్రామ సమీపంలో వేగంగా వెళ్తున్న ద్విచక్ర వాహనం అదుపు తప్పింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతడిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం అనంతపురం తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత తప్పనిసరి



తాడిపత్రి టౌన్‌: ప్రమాదాలపై మాక్‌ డ్రిల్‌ ద్వారా అవగాహన కల్పిస్తున్న ఫైర్‌ సిబ్బంది

గుంతకల్లు రూరల్‌: వేసవిలో ఎండల తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ జిల్లా సహాయ అధికారి కేపీ లింగమయ్య సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక గుత్తి రోడ్డులోని కార్మెల్‌ జ్యోతి ఇంగ్లిష్‌ మీడియం స్కూల్‌లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. వంటింట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగినపుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? మంటలను ఏ విధంగా అదుపు చేయాలి అన్న అంశాలపై డెమో ద్వారా వివరించారు.

ఆకట్టుకున్న ఫైర్‌ విన్యాసాలు

తాడిపత్రి టౌన్‌: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా నాలుగో రోజు సోమవారం ఉదయం గ్యాస్‌, స్టవ్‌, ఇతర ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్థానిక కాల్వగడ్డ వీధిలోని వికాస్‌ పాఠశాలలో గ్యాస్‌, సిలిండర్‌ ప్రమాదాలపై ఫైర్‌ సిబ్బంది మాక్‌ డ్రిల్‌ చేపట్టారు. కార్యక్రమంలో ఫైర్‌ సిబ్బంది రామయ్య, రామాంజనేయులు, నవీన్‌, షకీల్‌, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆర్థికంగా బలోపేతం కావాలి



లబ్ధిదారుడికి ఆటో అందజేస్తున్న జేసీ కేతన్‌గార్గ్‌

శింగనమల: శింగనమలకు చెందిన మత్స్యకారుడు అక్బర్‌ వలికి సోమవారం అనంతపురంలో జేసీ కేతన్‌గార్గ్‌ ఆంధ్రఫిష్‌ మొబైల్‌ ఆటో అందజేశారు. ఆటో రూ.3 లక్షలు కాగా, ప్రభుత్వం మత్స్యశాఖ నుంచి రూ.1.20 లక్షల సబ్సిడీ అందజేసింది. జేసీ కేతన్‌గార్గ్‌ మాట్లాడుతూ ఈ పథకం ద్వారా చేపల విక్రయం చేపట్టి, మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కార్యక్రమంలో మత్స్యశాఖ డీడీ శాంతి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా అక్కమ్మ దేవతల గ్రామోత్సవం

గార్లదిన్నె: కమలాపురం సమీపంలో అడ్డకొండలో వెలసిన అక్కమ్మ దేవతల గామోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం దేవతలను ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం కొప్పలకొండ, కేశవాపురం, కమలాపురంలో అక్కమ్మ దేవతలను గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. అక్కమ్మ దేవతల వార్షికోత్సవం సందర్భంగా ఏటా గ్రామోత్సవం నిర్వహిస్తామని గ్రామస్తులు తెలిపారు.

రేషన్‌ బియ్యం పట్టివేత

యాడికి: బొలెరో వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 20 పాకెట్ల (ఒక్కొక్కటి 50 కేజీలు) రేషన్‌ బియ్యాన్ని సోమవారం తెల్లవారుజామున మండల కేంద్రంలోని కోన రోడ్డులో స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ గురు ప్రసాద్‌ రెడ్డి తెలిపారు. వాహనాన్ని సీజ్‌ చేసి బియ్యం తరలిస్తున్న పుట్లూరు ప్రసాద్‌, రాజశేఖర్‌పై కేసు నమోదు చేశారు.

గుత్తి కోటను అభివృద్ధి చేయాలని వినతి

గుత్తి రూరల్‌: గుత్తి పట్టణంలోని కోటను ప్రముఖ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని గుత్తి కోట సంరక్షణ సమితి ప్రధాన కార్యదర్శి వై.రాజశేఖర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి డిమాండ్‌ చేశారు. గుత్తి కోటను పర్యాటకంగా అభివృద్ధి చేసి వసతులు కల్పించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్‌ మహబూబ్‌ బాషాకు వినతిపత్రం అందజేశారు. రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. గుత్తి కోట పైకి వెళ్లేందుకు రహదారి, కోటలో పర్యాటకులకు తాగునీటి వసతి కల్పించాలన్నారు. గుత్తి చరిత్రకు సంబంధించి సమాచారాన్ని రైల్వే స్టేషన్‌లలో ప్రజలకు తెలిసేలా పోస్టర్లు వేయాలన్నారు. గుత్తి కోట ప్రవేశ ద్వారం వద్ద పార్కులు, హరిత హోటళ్లు ఏర్పాటు చేసి టూరిజం అభివృద్ధి చేయాలన్నారు. కార్యక్రమంలో గుత్తి కోట సంరక్షణ సమితి ఉపాధ్యక్షుడు కాశీరావు, సభ్యులు గురుశంకర్‌, కేశవ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వ్యక్తికి రిమాండ్‌

యాడికి: గత ఫిబ్రవరి నెలలో గొడవ పడిన కేసులో వ్యక్తిని అరెస్టు చేసి సోమవారం రిమాండుకు తరలించినట్లు ఎస్‌ఐ గురు ప్రసాద్‌ రెడ్డి తెలిపారు. మండల కేంద్రానికి చెందిన మహదేవ ఇంటి వద్ద ఉన్న నీటి కుళాయిని అదే కాలనీకి చెందిన వనరాజు పగుల గొట్టాడు. అలాగే మహదేవను గాయపరిచాడని వనరాజుపై కేసు నమోదైంది. వనరాజును అరెస్టు చేసిన పోలీసులు కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండ్‌కు ఆదేశించారు.